ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 20.04.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో రైతుభరోసా రెండవ విడత నిధులను ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేస్తారు.

2. ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలు అన్ని నెరవేరుస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

3. కరీంనగర్ లోని చెరువులను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు.

4. జగిత్యాలలో ఈ సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనుంది. పార్టీ అధినేత కె. చంద్రశేఖరరావు బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

**రైతు భరోసా**

రాష్ట్రంలోని రైతులకు యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా రెండో విడత నిధులు ఈరోజు విడుదల కానున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు సాయంత్రం కాటారం మండలం నస్తురపల్లిలో నిర్వహించే బహిరంగ సభ వేదికగా రైతుల ఖాతాల్లోకి 'రైతు భరోసా' నిధులను ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించి మార్చి 23వ తేదీన సిద్దిపేట జిల్లా నర్మెటలో జరిగిన సభలో మొదటి

విడతలో 68లక్షల 89 వేల 955 మంది రైతులకు సుమారు 3 వేల 447 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి విడుదల చేశారు. తొలి విడతలో ఎకరం వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా సాయం అందించారు. మొత్తం మూడు విడతల్లో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్టుగా తెలిపారు. ఈ క్రమంలోనే రెండో విడత నిధులను ఈరోజు విడుదల చేయనున్నారు. రెండో విడతలో 45 లక్షల 11 వేల 947 మంది రైతులకు మొత్తం 36 లక్షల 76 వేల 766 ఎకరాల కోసం 2 వేల 206 కోట్ల పైచిలుకు నిధులను విడుదల చేయనున్నారు.

డెస్క్

**తుమ్మల నాగేశ్వరరావు**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందని, ప్రస్తుతం ఆర్థికపరమైన సమస్యలు ఉన్న, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలు నెరవేర్చినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈరోజు ఖమ్మంలో మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...

బైట్ - తుమ్మల నాగేశ్వరరావు

పీటీసీ – ఖమ్మం

**బండి సంజయ్**

కరీంనగర్ లోని చెరువులను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అమృత్ 2.0 లో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధి లోని కొత్తపల్లి, రేకుర్తి, తీగలగుట్టపల్లి చెరువుల సుందరీకరణ, పునరుద్ధరణ పనులను 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులతో  మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి కేంద్ర మంత్రి  బండి సంజయ్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ....

బైట్ .. బండి సంజయ్

పీటీసీ- కరీంనగర్

**జూపల్లి సమీక్ష**

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో పర్యాటక, పురావస్తు, బుద్ధవనం ప్రాజెక్ట్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాజెక్ట్ ల అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో చర్చిస్తున్నారు. ఈ సమీక్షలో టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, స్పెషల్ సిఎస్ వాణి ప్రసాద్, ఎండీ గౌతమి, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు పాల్గొన్నారు.

డెస్క్

**జీవన్ రెడ్డి**

జగిత్యాల జిల్లాకు చెందిన మాజీ మంత్రీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ రోజు సాయంత్రం బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తోంది. ఈ సభకు పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు హాజరు కాబోతున్నారు. జీవన్ రెడ్డి తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.

పిటిసి, జగిత్యాల

**అగ్ని ప్రమాదం**

హైదరాబాద్లోని గచ్చిబౌలి ప్రాంతంలోని ఒక అపార్ట్ మెంట్ లో ఈ ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. అపార్ట్ మెంట్ సెల్లార్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్ మెంట్ మొత్తం దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పై అంతస్తుల్లో చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. బిల్డింగ్ సెల్లార్లో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో సెల్లార్ లోని పలు

ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయని వెల్లడించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

డెస్క్

**మెట్రో రైలు**

హైదరాబాద్‌లో మెట్రో రైళ్లు ఉదయం ఐదు గంటల నుంచే మొదలయ్యేలా చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలించాలంటూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.. హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులకు సూచించారు. ఈ విషయమై గతంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సీఎస్ కు లేఖ రాశారు. సికింద్రాబాద్, నాంపల్లి రైల్వేస్టేషన్ల నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు తెల్లవారు జామునే చాలా రైళ్లు బయలుదేరి వెళ్తున్నాయని, వాటికి లింక్ అయ్యేలా మెట్రో సర్వీసులు ముందుగా ప్రారంభించేలా చూడాలని రైల్వే జీఎం కోరారు. దీంతో, సీఎస్ ఈ అంశంపై హెచ్ఎంఆర్ అధికారులకు సూచనలు చేశారు.

డెస్క్

**శ్రీలంక**

ఉప రాష్ట్రపతి సిపి రాధాక్రుష్ణన్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బ్రుందం శ్రీలంకలో పర్యటిస్తోంది. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా జరుగుతున్న ఈ పర్యటనలో నిన్న మొదటిరోజు ఆదేశ అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే, ప్రధానమంత్రి హరిణి అమరసూరియలతో మన దేశ ప్రతినిధులు విస్తృత చర్చలు జరిపారు. భారత ప్రభుత్వ సహాయంతో నిర్మించిన ఇండియన్ హౌసింగ్ ప్రాజెక్ట్ మూడవ దశ కింద నిర్మించిన ఇళ్లను తమిళ సమాజ సభ్యులకు అందజేశారు. కాగా ఉప రాష్ట్రపతితో శ్రీలంక వెళ్లిన బృందంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ కూడా ఉన్నారు. ఈ ప్రతినిధి బ్రుందంలో తాను సభ్యుడిగా ఉండటం గర్వంగా ఉందని డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు.

డెస్క్

**రేవంత్ రెడ్డి**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు పరిశీలించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో గోదావరిపై ఉన్న ఈ బ్యారేజీ రెండున్నరేళ్ల క్రితం కుంగడంతో ప్రభుత్వం పునరుద్ధరణ చర్యలు చేపట్టింది. ఈ పరీక్షలు, ఇతర పనులను ముఖ్యమంత్రి పరిశీలించనున్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాల మేరకు నీటిపారుదలశాఖ బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు చేపడుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో పునరుద్ధరణ, పునరావాస చర్యల్లో వేగం పెంచాలని, ఇతర రాష్ట్రాల నుంచి అవసరమైన పరికరాలు తెప్పించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. తాను స్వయంగా పనులను పరిశీలిస్తానని అధికారులకు తెలిపారు.

డెస్క్

**రామచందర్ రావు**

బసవేశ్వర జయంతి సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద మహాత్మా బసవేశ్వరుని విగ్రహానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పుష్పాంజలి ఘటించి, వినమ్ర నివాళులర్పించాను. మహిళా సాధికారత, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం శతాబ్దాల క్రితమే విశేష కృషి చేసిన గొప్ప దార్శనికుడు బసవేశ్వరుడు అని కొనియాడారు.

**డెస్క్**

**జనగణన**

జనగణన- 2027ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి సూచించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, గంభీ రావుపేట, తంగళ్లపల్లి, కోనరావుపేట, వేములవాడ రూరల్ మండలంలో సూపర్వైజర్లు, ఎనన్యూమరేటర్లకు శిక్షణ ఇస్తున్న కేంద్రాలను శ్రీనివాసాచారి పరిశీలించారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**రాహ్‌వీర్ పథకం బైట్**

రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్యను తగ్గించే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం రహవీర్ అనే పథకాన్ని తెచ్చిందని నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు. ఈ స్కీమ్ కింద రాష్టం లోనే మొదటగా నల్లగొండ జిల్లాలో గణపతి వెంకన్న అనే కానిస్టేబుల్ కు ప్రభుత్వం ద్వారా పురస్కారం లభించిందని చెప్పారు.

బైట్ ... డీఎస్పీ శివరాం రెడ్డి, నల్లగొండ

పిటిసి, నల్గొండ

**వాతావరణం**

ఆసిఫాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతల పెరుగుదల కొనసాగుతూనే ఉంది. గత మూడు రోజులుగా జిల్లాలో అత్యధికంగా 44 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత నమోదవుతుండగా ఈరోజు కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. ఉదయం 11 గంటలకు జిల్లాలోని కెరమెరి మండలంలో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మధ్యాహ్నం వరకు ఇది మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఎండ వేడితో జిల్లా కేంద్రంలోని రహదారులు ఖాళీగా బోసిపోయి కనిపిస్తున్నాయి.

**పీటీసీ - ఆసిఫాబాద్**